నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం 08, జనవరి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

## మే నెలాఖరు కల్లా సీతారామ కాలువల పనులు పూర్తి చేయాలి




8 లో..

# నాసిరకంగా మన ఊరు- మన బడి నిర్మాణాలు

- మేకులు కొడితే గోడ బీటలు వారిందంటున్న గుత్తేదారు...?
- స్థానిక ప్రజా ప్రతినిధుల ఒత్తిడితోనె నోరు మూసుకున్నామంటున్న పంతుల్లు..?
- నాసిరకం నిర్మాణాల విషయంపై మొహం చాటేస్తున్న ఇంజనీరింగ్ అధికారులు?
- కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అవుతున్న నోరు మెదపని ఎంపీఓ...?
- అక్రమాలలో అధికారుల వాటా ఎంత?



2 లో..

పినపాక సూర్య (మేజర్ న్యూస్) - పినపాక మండలంలో మన ఊరు- మనబడి నిర్మాణాలకు సంబంధించి విస్మయం గొలిపే అనేక కథనాలు రోజురోజుకి బయటకు వస్తున్నాయి. పినపాక మండలంలోని చేగర్శల ప్రభుత్వ పాఠశాలలో కాంట్రాక్టర్లు ఇష్ట రాజ్యాంగ ప్రవర్తిస్తున్నారన్న అంశంపై సూర్య దినపత్రిక రిపోర్టర్ పూర్తి సమాచారం కోసం స్థానిక ఉపాధ్యాయులని, మండల విద్యాశాఖ అధికారిని చరవాణిలో సంప్రదించగా విస్తుపోయే అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. మండల స్థాయి బిఆర్ఎస్ నేత ఒత్తిడితోనే చేగర్శల పాఠశాలకి రూ 17 లక్షలకు పైగా గుత్తేదారుకి బిల్లులు చెల్లించారని, ఇంకా రూ 3 లక్షల పైగా బిల్లులు చెల్లించాల్సి ఉందని సమాచారం.

## కొత్తగూడెంలో జావా బైక్ షోరూమ్

-ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కూనంనేని, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



6 లో..

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ను కలిసిన కురుమ సంఘం పెద్దలు..



8 లో..

## 2వ రోజు వైభవంగా పవిత్రోత్సవాలు



5 లో..

# గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఆధ్వర్యంలో ఆర్ఎంపీలకు అవగాహన సదస్సు





**-ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ పవన్ కుమార్ ఎండి న్యూరో ఫిజీషియన్**

భద్రాచలం, సూర్య(మేజర్న్యూస్) - గ్రామీణ వైద్యుల సహాయక సంఘం భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణం చర్ల రోడ్డులో ఉన్న ఆ సంఘం కార్యాలయంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు కాట సత్యం అధ్యక్షతన సమావేశం జరిగినది.. ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశమునకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో గల శ్రీరామ న్యూరో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ పవన్ కుమార్ ఎండి న్యూరో ఫిజీషియన్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు సేవలందిస్తున్న గ్రామీణ వైద్యుల సేవలను వారు కొనియాడారు. పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి రాత్రి ,పగలు అనే తేడ లేకుండ వైద్య సేవలు అందించడం ఎంతో శుభ పరిణామం అని అన్నారు. ఫస్ట్ ఎయిడ్ చేసి సలహాలు సూచనలు అందించి సంబంధిత క్వాలిఫైడ్ డాక్టర్ల దగ్గరకు పంపించి వారి ప్రాణాలు కాపాడుతున్నారని ఏజెన్సీ ప్రాంతంలో వారి సేవలు ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడడం ఎంతో అభినందించదగ్గ విషయం అన్నారు. అందుకే ఏజెన్సీ ప్రాంతంలో గ్రామీణ వైద్యుల సేవలు విస్తరించాయన్నారు. అలాగే గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో 40 మంది గ్రామీణ వైద్యులతో ఏర్పాటు జరిగిన ఈ సమావేశమునకు నన్ను ముఖ్య అతిథిగా ఆహ్వానించినందుకు వారికి అభినందనలు తెలిపారు. వైద్యంలో పలు వంశాలపై అవగాహన కల్పించారు.అనంతరం మండల అధ్యక్షులు సత్యం కాట, కార్యదర్శి వెంకట్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు తమ పరిధి దాటకుండ వైద్యం చేయాలని ప్రతి ఒక్కరు వైద్యంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. మారుతున్న నూతన యుగములో వైద్యంపై అవగాహన ఆర్ఎంపీలకు ఎంతో అవసరమై ఉందన్నారు. సమావేశం ఉందని తెలుపగానే సభ్యులందరూ ఎంతో ఉత్సాహంతో మీటింగుకు సకాలంలో హాజరైనందుకు సంతోషంగా ఉందన్నారు. అవకాశం వస్తే వైద్యం పై అవగాహన కల్పించడానికి మన గ్రామీణ వైద్యుల సహాయక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో త్వరలో భద్రాచలం పట్టణ కేంద్రంలో ఒకటి, రెండు రోజులు వైద్యం పై అవగాహన సదస్సు నిర్వహించడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. పిలవగానే శ్రీ రామా న్యూరో హాస్పటల్ కొత్తగూడెం డాక్టర్ పవన్ ఎండి న్యూరో ఫిజీషియన్ భద్రాచల పట్టణం గ్రామీణ వైద్యుల సహాయక సంఘం సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఒక గంట సేపు 40 మంది ఆర్ఎంపీలకు వైద్యంపై అవగాహన కల్పించినందుకు అసంఘం తరపు నుండి ప్రత్యేక ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోటి ఎన్, చారి, కే. వెంకన్న, కే. మోహన్, మధు మోహన్.కె,రమేష్ ,పి,రమేష్, మోహన్ కృష్ణ, జి, కుమారి, రాణి(నాగమణ)రామలక్ష్మి, సుధాకర్, కె,వీరాభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# 2వ రోజు వైభవంగా పవిత్రోత్సవాలు



పాల్వంచ రూరల్, సూర్య (మేజర్ న్యూస్) - మండలపరిధిలోని కేశవాపురం-జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు దేవాలయ పవిత్రత, భక్తుల సర్వశ్రేయస్సు కొరకు ప్రారంభమైన “పవిత్రోత్సవములలో భాగంగా నేడు 2వ రోజు” ఉదయం గణపతిపూజ, కర్మణ: పుణ్యా:వచనం, మధ్యాహ్నం చండీహోమం నిర్వహించబడినవి. అదదేవిధంగా సాయంత్రం నాదనీరాజనం, నీరాజన మంత్రపుష్పములు, తీర్థప్రసాద వితరణ గావించబడినవి. ఆదివారం సందర్భంగా అధికసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తమను చల్లంగా చూడాలని మొక్కులు సమర్పించుకున్నారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. కార్యక్రమాలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి,



ధర్మకర్తలమండలి అధ్యక్షులు మహిపతి రామలింగం, సభ్యులు చింతా నాగరాజు, గంధం వెంగళరావు, మాలోత్ సువాలి, సంకా రామారావు, పాయం పాపయ్యదొర గార్లు పాల్గొన్నారు. అదేవిధంగా పవిత్రోత్సములలో 3వ రోజున సోమవారం ఉదయం 11.10 గం॥లకు పుర్ణాహుతి అనంతరం పవిత్రధారణతో పవిత్రోత్సవములు ముగియనున్నాయి.

**-దేవాలయమునకు విరాళములు**

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో త్వరలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమములకు అమ్మవారి భక్తులు హైద్రాబాద్కు చెందిన శ్రీ శివరామకృష్ణప్రసాద్-విజయలక్ష్మి దంపతులు రూ. 10,116/- లను, పాల్వంచ, కేశవాపురంకు చెందిన మల్లెంపాటి కోటేశ్వరరావు, ఉషారాణి దంపతులు రూ.5,116/- లను విరాళముగా అందచేశారు.

పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదమును అందచేశారు.

## ఎమ్మెల్యే కూనంనేనిని సన్మానించిన ఆర్యవైశ్య మండల కమిటీ



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) - మండల ఆర్యవైశ్య కమిటీ నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్షులు వారణాసి సురేష్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుని ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.సన్మానించిన వారిలో గౌరవ సలహాదారుడు దాచేపల్లి వెంకటేశ్వరరావు, వారణాసి వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి మహేష్, తమ్మిశెట్టి విజయ్, గరిణే వెంకటేశ్వరరావు, నవీన్ సాయి, గ్రంధి రమేష్, వందనపు గణేష్, తదితరుక్లు ఉన్నారు.

## కొనసాగుతున్న ప్రజా పాలన దరఖాస్తుల ఆన్లైన్

-



**గడువులోగానే పూర్తి చేస్తాం - ఎంపీఓ**

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) - పినపాక మండల వ్యాప్తంగా 23 గ్రామ పంచాయతీల పరిధిలో 14,500 దరఖాస్తులు అందాయని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు తెలియజేశారు. ఆదివారం రాత్రి పినపాక మండలం ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన దరఖాస్తు ఆన్లైన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మండల పరిషత్, రెవెన్యూ సిబ్బంది తోపాటుగా ప్రైవేట్ సిబ్బందిని సైతం తీసుకుని ఆన్లైన్ ప్రక్రియ కొనసాగిస్తున్నామని తెలిపారు . ఇప్పటివరకు 1500 అప్లికేషన్లు ఆన్లైన్ చేసినట్లుగా తెలియజేశారు. రాత్రి వేళలో సైతం సిబ్బంది సహకారంతో ఆన్లైన్ ప్రక్రియ కొనసాగిస్తున్నామన్నారు. సహకరిస్తున్న సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఆన్లైన్ ప్రక్రియను పినపాక ఎంపీడీవో చంద్రశేఖర్, తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్, సూపరింటెంట్ శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 23 గ్రామపంచాయతీల సెక్రటరీలు, కంప్యూటర్ ఆపరేటర్లు కొండారెడ్డి, లలిత, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

## నాసిరకంగా మన ఊరు- మన బడి నిర్మాణాలు

నిర్మాణాల్లో అడుగడుగునా ఉన్న అవకతవకలను ప్రశ్నించిన పంతుల్లను రాజకీయ ఒత్తిళ్లతో భయభ్రాంతులకు గురి చేశారని వినబడుతుంది. పాఠశాలలో ఎక్కడ చూసిన అధికారుల అవినీతి మరకలతో కూడిన నాసిరకం పగుళ్ళు దర్శనమిస్తున్నాయి. ఇసుక, సిమెంటు, కంకర, ఐరన్ నాణ్యత ప్రమాణాలను దగ్గరుండి పర్యవేక్షించాల్సిన ఇంజనీరింగ్ శాఖ అధికారులు కాంట్రాక్టర్లు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి జేబులు నింపుకొని తూతూ మంత్రంగా మన ఊరు-మన బడి నిర్మాణ పనులను గాలికి వదిలేసారని స్పష్టంగా తెలుస్తోంది.పగుళ్లు పట్టిన గోడలు, నాణ్యతలేని ఇటుకలు,నిర్మాణానికి పనికిరాని ఇసుకతో నిర్మాణాలు చేపట్టిన వాడుతున్న ఇంజనీరింగ్ శాఖ అధికారులు గానీ,మండల విద్యాశాఖ అధికారి కూడా నోరు మెదకపోవడం వెనుక గత ప్రభుత్వ పాలకులతో కుమ్మక్కయ్యారని ప్రజలు అంటున్నారు.ప్రభుత్వం మారిన అధికారుల పనితీరు మారకపోవడంపై ప్రజల బహిరంగంగానే అధికారుల తీరును విమర్శిస్తున్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అయినా చొరవ తీసుకుని అవినీతికి పాల్పడ్డ కాంట్రాక్టర్ల నుండి నిధులు రికవరీ చేసి, వారికి సహకరించిన ఇంజనీరింగ్ శాఖల అధికారులను సస్పెండ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





పినపాక, సూర్య (మేజర్ న్యూస్)– కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్త కుటుంబానికి, బాధిత కుటుంబాలకు సైతం అండగా ఉంటామని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు . ఆదివారం పినపాక మండలంలో ఆయన పర్యటించారు. ఈ పర్యటన లో భాగంగా మద్దులగూడెం గ్రామంలో గుండెపోటుతో ఇటీవలే చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆసు సాయిబాబు ను పరామర్శించి అండగా ఉంటామన్నారు. అదే గ్రామంలో నీలం వెంకన్న మృతి చెందిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించారు. అనంతరం సింగిరెడ్డిపల్లి గ్రామంలో నాగ మోక్షిత ఓణీల అలంకరణ వేడుకలో పాటు పలు శుభకార్యాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పేరం వెంకటేశ్వర్లు, గంగిరెడ్డి వెంకటరెడ్డి, ఉడుముల రవీందర్ రెడ్డి, నవ్వాతి శ్రీను, బిక్షపతి, ఏసుబాబు,అర్జున్, ఈశ్వర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి దేవాలయ క్యాలెండర్ ఆవిష్కరణ

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రమైన టేకులపల్లి శ్రీమద్విరాట్ పోతులూరివీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ క్యాలెండర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఈఓ ఎం వెంకటేశ్వర చారి ఆదివారం ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని, విశ్వబ్రాహ్మణులు ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆయన కోరారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాసచారి మాట్లాడారు. దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని, వర్గ విభేదాలు లేకుండా ముందుకు సాగుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తౌడోజు బిక్షమయ్య, గజ్జల రామశేఖర్, నోముల భాస్కర్, ధర్మపురి వీర బ్రహ్మచారి, ధర్మపురి జనార్ధన చారి, అన్నారపు వెంకటేశ్వర్లు, కటుకోజ్వాల సురేష్ కుమార్, ఉరిమెళ్ళ యాదాచారి, వజ్రాల పరిపూర్ణ చారి, చిలకమర్రి రామకృష్ణ, చంద్రగిరి రాధాకృష్ణ, చిలకమర్రి రాంబ్రహ్మాచారి ఆకారపు స్వప్న, బాబు, హయగ్రీవ చారి, ఉపేంద్ర చారి, బౌరోజు బిక్షమయ్య, పంతంగి శ్రీను,గుంతోజు కృష్ణ, రామాచారి, మంతోజు పవన్ కుమారాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక



గుండాల, సూర్య (మేజర్ న్యూస్) – గుండాల మండల ఆర్యవైశ్య సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. గుండాల మండల ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులుగా మానాల నారాయణమూర్తి, మండల అధ్యక్షులుగా మానాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా తవిడిశెట్టి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా గౌరిశెట్టి చిన్న సత్యనారాయణ, కార్యదర్శిగా ఐతా శ్రీశైలం, కోశాధికారిగా మానాల ఉపేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు జిల్లా కౌన్సిల్ సభ్యులుగా తాటిపల్లి సత్యనారాయణ, తవిడిశెట్టి రాము, గౌరిశెట్టి ప్రభాకర్, అయితా నాగ మల్లయ్య, తాటికొండ వీరన్నను, గౌరవ సలహాదారులుగా మానాల లక్ష్మీనారాయణ, తాటిపల్లి కృష్ణమూర్తిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఏనుగురి నగేష్ కుమార్, కటకం బాలకృష్ణ, పసుమర్తి వాసు, మానాల వీరన్న, అయితా పూజిత్, పాలడుగు భరత్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి స్థాపనకు కృషి అభినందనీయం

-సమాజహితం కోసం కలిసి పనిచేద్దాం
-క్రిస్టియన్ మైనార్టీల సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తా
-కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) – క్రిస్టియన్ మైనార్టీ సంస్థలు సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేయడం అభినందనీయమని, సమాజహితం కోసం వారు చేస్తున్న కృషికి తనవంతు సహకారాన్ని అందిస్తానని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం బెరాక చర్చ్‌లో ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న కూనంనేని మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు కృతజ్ఞుణ్ణి ఉంటానని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను అన్నారు. తాను ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలోని నియూజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, గతం కంటే మరింత అభివృద్ధి చేసేందుకు, ప్రభుత్వం నుంచి పెద్ద మొత్తంలో నిధులు రాబట్టేందుకు ఇప్పటికే ప్రణాళిక రూపొందించామని అన్నారు. నియోజవర్గంలో మరింత అభివృద్ధి సాదించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రతి గ్రామానికి, వార్డుకు కనీస మౌలిక వసతులు కల్పించడంతోపాటు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాష, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబు, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు దుగ్గిరాల సుధాకర్, గుండాల నాగరాజు, నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాస్ రావు, ఇట్టి వెంకట్రరావు, వైఎస్.గిరి, జకరయ్య, ఎస్‌కే .పాషా, బెరాక చర్చ్ సభ్యులు బ్రదర్ ఐజాక్, మోజేష్ చారి, నాగేశ్వరరావు, సుగుణరావు, ప్రసాదరావు, స్వామిదాస్, జాకబ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన మైనార్టీ నాయకులు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).– అన్నపురెడ్డిపల్లి మండల మైనార్టీ నాయకులు షేక్ గఫార్, బాజీ అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను ఆదివారం గడుగులపల్లి లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మైనార్టీ లా అభివృద్ధికి సహకరించాలని, మైనార్టీలు నివసించే ప్రాంతాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ను కోరారు.

## డిప్యూటీ సీఎం ను కలిసిన మండల అధ్యక్షులు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు ను ఆదివారం అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వనమా గాంధీ మధిరలోని క్యాంప్ కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలవాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల అభివృద్ధికి సహకరించాలని డిప్యూటీ సీఎం ను కోరారు. ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఎమ్మెల్యేకు ప్రసాదం అందజేసిన శివాలయ సిబ్బంది..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంలో ఉన్న శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఆదివారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను స్వగ్రామం గడుగులపల్లి లో మర్యాదపూర్వకంగా కలిసి కార్తీకమాస ప్రసాదమును అందజేసి స్వామివారి శేష వస్త్రాలను అలంకరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఊటుకూరి సత్యనారాయణ శర్మ, జూనియర్ అసిస్టెంట్ సంపత్, కాంగ్రెస్ నాయకులు పర్సా వెంకటేశ్వరావు, వేముల రమణారావు, వీరబోయిన నాగేశ్వరావు, తదితరులు ఉన్నారు.



# అంగన్వాడి కార్మికులపై ఎస్మా పెట్టడం దుర్మార్గం - జె సీతారామయ్య.




ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)– అంగన్వాడి కార్మికులపై ఎస్మా పెట్టడం దుర్మార్గమైన చర్య అని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు సీతారామయ్య అన్నారు. ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపు మేరకు ఆదివారం ఇల్లందులో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి రాసుద్దీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీతారామయ్య మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో అంగన్వాడీ కార్మికులు డిసెంబర్ 12నుండి వేతనాల పెంపు,సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న న్యాయమైన సమ్మెపై ముఖ్య మంత్రి జగన్ అమలు చేస్తున్న నిర్బంధం,ఎస్మా ప్రయోగం అప్రజాస్వామ్యకమైనదని ఈ చర్యను యావత్ కార్మికవర్గం ఖండించాలని,సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింప చేసేందుకు చర్చల ప్రక్రియకు ప్రయత్నం చేయకుండా నిర్బంధాన్ని ప్రయోగించడం జగన్ నిరంకుశ చర్యలకు నిదర్శమన్నారు. ప్రభుత్వం చర్చల ద్వారా కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయనట్లయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికార పీఠానికి ప్రమాదకరంగా మారుతుందని ఆయన హెచ్చరించారు. కార్మిక చట్టాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో పనిచేస్తున్న లక్షమంది అంగన్వాడి కార్మికులు తమకు వేతనాలు పెంచాలని నిర్బంధపు చాకిరిని రద్దుచేయాలని సమస్యలను పరిష్కరించాలని చట్టబద్ధంగా న్యాయబద్ధంగా గత 27 రోజులుగా ఆందోళనకు దిగారని ఆయన వివరించారు.ప్రభుత్వానికి అంగన్వాడి కార్మికుల డిమాండ్లను ముందుగానే తెలియజేసినప్పటికీ కార్మికశాఖ,ప్రభుత్వం స్పందించని పరిస్థితుల్లోనే కార్మికులు నిరవధిక సమ్మెకు పూనుకున్నారని తెలియజేశారు.ఉద్యమంలో భాగంగా నిరసన కార్యక్రమాలకు నిర్వహిస్తున్న కార్మికులపై లాఠీచార్జీలు నిర్బంధాలు అక్రమ కేసులను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెట్టిందని ఇది అత్యంత దుర్మార్గమైందని అన్నారు.అత్యవసర సర్వీసుల చట్టం కింద కార్మికుల సమ్మెను నిషేధించడం కార్మిక చట్టాలకు వ్యతిరేకమైనదని ఆయన అన్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలను,చట్టవ్యతిరేక చర్యలను విడనాడాలని లేనియెడల రాష్ట్ర కార్మిక వర్గ ఐక్య ఆగ్రహానికి గురిగాక తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి బి.రాంసింగ్, జిల్లా నాయకులు కొండపల్లి శ్రీనివాస్,ఎం.కాంతారావు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# రజాక్‌కు మద్దతు తెలిపిన సింగరేణి మైనార్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం ఏరియాలో సింగరేణి మైనార్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులచే ఆదివారం మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ఏరియా మొత్తంలో మైనారిటీ ఎంప్లాయిస్ 350 మంది పనిచేస్తున్నారని, వారందరి కోరిక మేరకు రజాక్ గత పది సంవత్సరాల నుండి ఏరియాలో కులమతాలకతీతంగా అందరికీ అన్ని సందర్భాల్లో అందరికీ చేదోడు వాదోడుగా ఉంటూ వారి సమస్యలపై గళం విప్పుతూ సమస్యల పరిష్కారం కోసం పలు కార్యక్రమాలు చేయడమే కాకుండా వారి ఇంటి సభ్యుడిగా మన్నలను పొందడం జరిగిందన్నారు. అనుభవం ఉన్న నాయకుడు అన్ని రంగాలలో విషయ పరిజ్ఞానం కలిగి కార్మిక మిత్రులందరికీ న్యాయం చేసే విధంగా సేవ చేయడం జరిగిందని, ఇలాంటి నాయకుడికి సమచిత స్థానం కల్పించాలని ఐఎన్టీయూసీ అధిష్టానాన్నికోరుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా జరగబోయే ఎన్నికలలో కూడా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో అసోసియేషన్ కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు తెలిపి వారి విజయంలో కీలకపాత్ర వహిస్తుందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సింగరేణి మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ ఆసిఫ్ ట్రెజరర్ కరీం సెంట్రల్ చీఫ్ ఆర్గనైజర్ షేక్ షకీల్, కన్వీనర్ , అజీమ్ , ఎగ్జిక్యూటివ్ నెంబర్ గౌస్ , సెంట్రల్ కమిటీ సభ్యులు సత్తార్, నయీం, గౌస్, అక్బర్ ,సలీం అతహర్ , అనీఫ్, సభ్యులు, నాయకులు, పాల్గొన్నారు.

# కొత్తగూడెం అభివృద్ధి కోసం ఓ బృహప్రణాళిక రూపొందించాలి

## - ఎమ్మెల్యే కూనంనేనిని కోరిన చిరు వ్యాపార సంఘాలు



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) –కొత్తగూడెం పట్టణంలో ప్రశ్నార్థకంగా మారుతున్న స్థానిక వ్యాపారుల మనుగడ కోసం ఓ బృహత్తర ప్రణాళిక రూపొందించాలని కొత్తగూడెం పట్టణ చిరు వ్యాపారులు సంఘాలు " కన్వీనర్ మొరిశెట్టి భవాని ప్రసాద్, తాటిపల్లి శంకర్ బాబు ఆధ్వర్యంలో పలువురు వ్యాపారులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కోరారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు, ఆన్లైన్ వ్యాపారాల వల్ల కొత్తగూడెం పట్టణంలో స్థానిక వ్యాపారులు, చిరు వ్యాపారుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, కొత్తగూడెం భవిష్యత్తు బాగుండాలంటే పట్టణ సుందరీకరణ చేపట్టడంతో పాటు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఉన్న ఖాళీ స్థలంలో వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేయాలని కోరారు.కొత్తగూడెం నుంచి హైదరాబాద్ కు రాకపోకల సాగించే వారికోసం గతంలో రద్దు అయిన రైళ్లను పునరుద్ధరించి, కొత్తగా మరో రెండు రైళ్లు నడిచే విధంగా చూడాలని,సింగరేణి స్థలాల్లో ఉన్న నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించే విధంగా చర్యలు కోరారు. పట్టణంలో ఉన్న నాలుగు ప్రధాన రహదారులను డబుల్ లైన్ రోడ్లుగా మార్చి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని,కూరగాయల మార్కెట్, ఫ్రూట్స్ అండ్ ఫ్లవర్స్ మార్కెట్ లను మరింత అభివృద్ధి చేయడంతో పాటు ఫుడ్ కోర్ట్ ను ఏర్పాటు చేయాలని చేయాలని కోరారు.ఇండస్ట్రియల్ పార్క్, ఐటి హబ్ ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని, శిథిలావస్థకు చేరిన సింగరేణి సంస్థకు చెందిన కాంప్లెక్స్ ల స్థానంలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ లను నిర్మించాలని కోరారు.ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి కొత్తగూడెం పట్టణ అభివృద్ధికి ఓ బృహప్రణాళిక రూపొందించాలని ఎమ్మెల్యే కూనంనేనిని కోరారు.అనంతరం ఆయనను ఘనంగా సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే కూనంనేనిని కలిసిన వారిలో కొత్తగూడెం స్థానిక వ్యాపార సంఘం సభ్యులు అబీద్, పల్లపోతు శ్రీనివాసు (వాసు) గునిపాటి ఆనంద్, మొరిశెట్టి నరసింహారావు, హన్స్ రాజ్ జకోటియా, అనూప్ ఖండేల్వాల్, మొరిశెట్టి అనీష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# సర్పంచ్ గారు.... డ్రైనేజీ క్లీన్ చేయించండి.



ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)– బాలాజీ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోగల బాలాజీ నగర్ సర్పంచ్ పాయం స్వాతి ఇంటి పక్కన గల వరకుట్టి విజయలక్ష్మి ఇంట్లో డ్రైనేజీ నీళ్లు వెళ్లి దుర్గంధ పూరిత వాసన వస్తుందని డ్రైనేజీ ని క్లీన్ చేయించాలని సర్పంచును గ్రామ కార్యదర్శిని వేడుకుంటున్నారు. డ్రైనేజీలో చెత్తాచెదారం అంతా జామై నీరు వెళ్లకుండా వరకుట్టి విజయలక్ష్మి ఇంట్లోకివెళ్లి పెద్ద మడుగు లాగా ఏర్పడినదని ఆమె వాపోతున్నారు. కార్యదర్శికి సర్పంచుకు ఎన్నోసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని ఆమె ఆవేదన చెందుతున్నారు.వెంటనే డ్రైనేజ్ నిక్లీన్ చేయిస్తారని దుర్గంధపూరిత వాసనను రాకుండా నివారించాలని కోరుతున్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య కుటుంబ సభ్యులు ఆయన అనుచర బృందం తిరుమల తిరుపతి దేవస్థానాన్ని సందర్శించి శ్రీ వెంకటేశ్వర స్వామికి తల నిలాలిచ్చిమొక్కును తీర్చుకున్నారు. తను అనుకున్న సంకల్పం నెరవేరటం, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన శాసనసభ్యులు అందరి కంటే అత్యధిక మెజార్టీ ఓట్లతో గెలవడం తొ ఆయన కోరిన కోరికలు తీర్చే కలియుగ దైవమైన తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి మొక్కును తీర్చుకున్నారు.

# కొత్తగూడెంలో జావా బైక్ షోరూమ్

## -ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కూనంనేని, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని లక్ష్మీదేవిపల్లి ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన జావా ద్విచక్ర వాహనాల షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు,సిపిఐ పార్టీ జిల్లా సెక్రటరీ సాబీర్ పాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైక్‌లు వారికి సర్వీస్ ఇచ్చే విషయంలో రాజీపడకుండా ముందుకు సాగాలని షోరూం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షోరూం యాజమాన్యం కుటుంబ సభ్యులు, మైనారిటీ నాయకులు ఖురేశి, మండల నాయకులు పూనెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కని కలిసిన "పే బ్యాక్ టు ది సొసైటీ" సభ్యులు





**ఖమ్మం,జనవరి 07**
**సూర్య బ్యూరో**

ఖమ్మం జిల్లా మధిర నియోజక వర్గంలోని క్యాంప్ అఫీస్ నందు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను పే బ్యాక్ టూ ది సొసైటీ సభ్యులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా "పే బ్యాక్ సొసైటీ' 'సభ్యులు మల్లు భట్టి విక్రమార్కకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.సొసైటీ వ్యస్థాపకులు జంగ %శీ% లక్ష్మణరావు, జమ్మి జైపాల్, సిహెచ్ కనకయ్యలు మాట్లాడుతూ... డా బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన, సామాజిక మార్పు కోసమే పేద ఇంజనీరింగ్,వైద్య విద్యార్థులకు సొసైటీ సభ్యులు గత ఎనిమిది సంవత్సరాల నుండి ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. ప్రభుత్వ బడులు కళాశాలల్లో నాణ్యమైన విద్య వైద్యాన్ని అందించాలని కోరుతూ అలాగే ఖమ్మం జిల్లా హెడ్ క్వార్టర్ లోనే కాక, శాసనసభ నియోజకవర్గ హెడ్ క్వార్టర్లలో కూడా డా బి ఆర్ అంబేద్కర్ మరియు మహాత్మా జ్యోతిరావు పూలే పేర్లతో సెంట్రల్ డిజిటల్ లైబ్రరీలు మరియు మీటింగ్ / ఫంక్షన్ హాల్స్ ని ఏర్పాటు చేయాలని, ఎస్సీ ఎస్టీ అడక్వసి జీవో నెంబర్ 2 ని రద్దు చేస్తూ జీవో నెంబర్ 5 ని అమలు చేయాలని కోరామని,ఈ విషయంపై డిప్యూటీ సీఎం భట్టి సానుకూలంగా స్పందించారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ నాగేశ్వరరావు, డా సుబ్బారావు, మామిడి నారాయణ, డి పుల్లయ్య, ఎన్.శంకర్, కొచ్చెర్ల శ్రీనివాస్,రిపోర్టర్ పప్పుల వేణుగోపాల్, జంగం జయాకర్, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ శివకృష్ణ,బి మోహన్ రావు, కే నవీన్, వి ప్రవీణ్ కుమార్, ఎన్ రవీందర్, జె ఏసుదాస్, డి వై రత్నం, పి శ్రీనివాస్, ఇన్నయ్య, రామకృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## 'తెలిసినవాళ్లని కిడ్నాప్ చేసి.. ఎంతో కొంత డిమాండ్ చేసి దండుకోవడం వీరి స్టైల్'

### -మాదాపూర్ ఇంచార్జ్ డీసీపీ శ్రీనివాస్



**మాదాపూర్-సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాద్ రాయదుర్గంలో సంచలనం రేపిన సురెందర్ కిడ్నాప్ కేసు వివరాలను మాదాపూర్ ఇంచార్జ్ డీసీపీ శ్రీనివాస్ ప్రెస్ మీట్ నిర్వహించి నిందితుల వివరాలను వెల్లడించారు.డీసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. 'నాలుగో తేదీన ఖాజగూడ వద్ద సురేందర్ అనే వ్యక్తి కిడ్నాప్ అయినట్టు డయల్ హండ్రెడ్ ద్వారా సమచారం అందింది. కిడ్నాప్ కేసును 48 గంటల్లో చేదించాం. అరున్నర గంటలకు కిడ్నాప్ సమాచారం అందగానే వెంటనే ఘటనా స్థలికి చేరుకున్నాం. బాధితుడి కజిన్ నిఖితతో వచ్చిన వారే కిడ్నాప్ చేసినట్లు దర్యాప్తులో తెలిసింది. దీంతో నిఖితను ప్రశ్నించాం. ఆమె ఇచ్చిన సమాచారం మేరకు అరు టీంలను ఫామ్ చేసాం. నిఖిత, వెంకటకృష్ణ, సురేష్ ఈ కిడ్నాప్ కేసులో కీలకంగా వ్యవహరించారని తెలిపారు.'తొలుత సురేందర్‌ను కిడ్నాప్ చేసి 2 కోట్ల రూపాయలు డిమాండ్ చేశారు. పోలీసులు వెంటపడుతున్నారని తెలిసి కిడ్నాప్ అయినా సురేందర్ చేత వాలంటీర్‌గా వెళుతున్నానని చెప్పించారు. విచారణ అవసరం లేదు వాలంటీర్‌గా తానే వచ్చేస్తున్నట్టు చెప్పించారు. పవన్ కల్ రోడ్‌లో వెళ్తున్న సమయంలో కిడ్నాప్ చేసి తీసుకెళ్తున్న కారు ఆగిపోయింది. అనంతరం సురేందర్ కుటుంబ సభ్యులకు అతను కిడ్నాప్ అయిన విషయం వెంకటకృష్ణతో చెప్పించారు. సురేందర్ ని కిడ్నాప్ చేసి తీసుకెళ్తున్న సమయంలో వారి కారును కర్తాల్ వద్ద ఫారెస్ట్ అధికారులు ఆపారు. ఫారెస్ట్ అధికారులను చూసి కిడ్నాపర్లు పారిపోయారు. వెంటనే ఫారెస్ట్ అధికారులు సురేందర్‌ను రక్షించారని' అన్నారు.'అయితే ముందుగా రెండు కోట్లు డిమాండ్ చేసి, అనంతరం 20 లక్షలు ఇచ్చిన చాలు అని కిడ్నాపర్లు కోరారు. ఈ కిడ్నాప్‌లో పాలుపంచుకున్న సురేష్ పై 21 కేసులు ఉన్నాయి.

# ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి..

### -జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్









**ఖమ్మం, సూర్య బ్యూరో జనవరి 7:**

ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు జారీచేసిన జీవో నెం. 59 క్రింద నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి నిర్మాణాలు లేకున్నా దరఖాస్తు చేసి అక్రమంగా క్రమబద్ధీకరణ కోసం ప్రయత్నం చేసిన స్థలాలు గుర్తించి రక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ పరిధిలో ఖానాపురం సర్వే నెం. 272 లో 300 గజాల ప్లాట్, ఖానాపురం డొంకలో 200 గజాల రెండు ప్లాట్లు, 150 గజాల ఒక ప్లాట్, వెలుగుమట్ల సర్వే నెం. 412లో 300 గజాల ప్లాట్ స్థలాలలో ఎలాంటి నిర్మాణాలు లేకున్నా పలువురు జీవో 59 క్రింద దరఖాస్తు చేశారన్నారు. అలాంటి దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందన్నారు. సుమారు రూ. 4.35 కోట్ల విలువైన పై స్థలాలను రెవెన్యూ, మునిసిపల్ అధికారులు స్వాధీనం చేసుకుని ఫెన్సింగ్ ఏర్పాటు చేశారన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో ఆక్రమణలు జరగకుండా సిసి కెమెరా లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, మునిసిపల్ సిబ్బంది నిఘా పెట్టి, ఎలాంటి ఆక్రమణలు జరగకుండా, నిర్మాణాలు చేపట్టకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## విజయవంతంగా ముగిసిన ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంప్





**ఖమ్మం, సూర్య బ్యూరో జనవరి 7:**

ఖమ్మం నగరంలోని వర్తక సంఘం భవనంలో ఆది వారం ఆయుర్ రక్ష ఆయు ర్వేదిక్ హాస్పటల్ మరియు కేరళ పంచకర్మ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంపు నిర్వహించారు . ఈ మెడికల్ క్యాంప్ లో డాక్టర్ పూజిత , డాక్టర్ పి .రవీంద్ర , డాక్టర్ ఎమ్ దుర్గాభవానిలు పాల్గొన్నారు. దాదాపు 600 మంది ఈ క్యాంపుకు హాజరయ్యారు . ధీర్ఘ కాలిక ఆరోగ్య సమస్యలను బట్టి చాలా వరకు ఉచితం గానే మందులు అందించడంతో పాటు వైద్య సలహాలు ఇవ్వడం జరిగిందని ఆయుర్ రక్ష ఆయుర్వేదిక్ హాస్పటల్ వైద్యురాలు డాక్టర్ పూజిత తెలిపారు . ఈ వైద్య శిభిరం ఏర్పాటు చేయడానికి ముఖ్య ఉద్దేశ్యం...ప్రజలలో ఆయుర్వేద , పంచకర్మ చికిత్సల పట్ల అవగాహన కల్పించి ఈ చికిత్సల ద్వారా దీర్ఘకాలిక రోగాలకు ఆయుర్వేద చికిత్సతో కలగే లాభాల గురించి తెలియ జేయడం జరిగిందన్నారు . తమ ఆయుర్వేద హాస్పటల్ నందు నిపుణులైన కేరళ థెరపిస్టులతో వివిధ రకాల చికిత్సలు అందుబాటు లో ఉన్నట్టు డాక్టర్ పూజిత తెలిపారు.

## స్పృహలో ఉండగానే చిన్నారికి బ్రెయిన్ సర్జరీ



దిల్లీ: దిల్లీ ఎయిమ్స్ వైద్యులు అరుదైన ఘనత సాధించారు. బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న ఐదేళ్ల బాలికని మెలకువలో ఉంచి విజయవంతంగా శస్త్రచికిత్స చేశారు.ఇలాంటి సర్జరీ చేయడం ప్రపంచంలోనే మొదటిసారి. ఎయిమ్స్ ఆస్పత్రి ప్రకటన ప్రకారం.. ఒకటో తరగతి చదువుతున్న అక్షిత మూర్ఛతో బాధపడుతోంది. ఆమెకు నిర్వహించిన వైద్యులు మెదడు ఎడమ భాగంలో కణుతులు ఉన్నట్లు గుర్తించారు.వాటిని తొలగించేందుకు ఎయిమ్స్ న్యూరో సర్జరీ ప్రొఫెసర్ దీపక్ గుప్తా బృందం రంగంలోకి దిగింది. రోగిని మెలకువగా ఉంచి సర్జరీ చేయడాన్ని 'అవేక్ క్రానియోటమీ' అంటారు. ఇలా చేయడం ద్వారా పూర్తిగా కణుతులను తీసి వేయడంతో పాటు.. నరాల సంబంధిత లోపాలను నివారించేందుకు తోడ్పడుతుంది. నొప్పి కనీస స్థాయిలో ఉండేలా వైద్య బృందం జాగ్రత్త పడింది. చిన్నారికి మత్తు మందు ఇవ్వడం సహా సర్జరీని మూడు గంటల్లో పూర్తి చేశారు.ఆపరేషన్ మధ్యలో మూర్ఛ రాకుండా మెదడు ఉపరితలంపై ఐస్ కోల్డ్ సెలైన్‌ను ఉపయోగించినట్లు వైద్యులు పేర్కొన్నారు. సర్జరీ పూర్తయ్యే వరకు చిన్నారి మెలకువలోనే ఉందని.. తాము చూపిన ప్రధాని మోదీ చిత్రాన్ని గుర్తుపట్టిందని తెలిపారు. ప్రస్తుతం బాలిక ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. సోమవారం ఆమె డిశ్చార్జ్ చేయనున్నట్లు పేర్కొన్నారు. మెలకువగా ఉండి సర్జరీ చేయించుకున్న అతి పిన్న వయస్కురాలిగా అక్షిత రికార్డు సృష్టించింది.

# అంగన్వాడి కార్మికులపై ఎస్మా పెట్టడం దుర్మార్గం - జె సీతారామయ్య.




ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)– అంగన్వాడి కార్మికులపై ఎస్మా పెట్టడం దుర్మార్గమైన చర్య అని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు సీతారామయ్య అన్నారు. ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపు మేరకు ఆదివారం ఇల్లందులో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి రాసుద్దీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీతారామయ్య మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో అంగన్వాడీ కార్మికులు డిసెంబర్ 12నుండి వేతనాల పెంపు,సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న న్యాయమైన సమ్మెపై ముఖ్య మంత్రి జగన్ అమలు చేస్తున్న నిర్బంధం,ఎస్మా ప్రయోగం అప్రజాస్వామ్యకమైనదని ఈ చర్యను యావత్ కార్మికవర్గం ఖండించాలని,సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింప చేసేందుకు చర్చల ప్రక్రియకు ప్రయత్నం చేయకుండా నిర్బంధాన్ని ప్రయోగించడం జగన్ నిరంకుశ చర్యలకు నిదర్శమన్నారు. ప్రభుత్వం చర్చల ద్వారా కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయనట్లయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికార పీఠానికి ప్రమాదకరంగా మారుతుందని ఆయన హెచ్చరించారు. కార్మిక చట్టాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో పనిచేస్తున్న లక్షమంది అంగన్వాడి కార్మికులు తమకు వేతనాలు పెంచాలని నిర్బంధపు చాకిరిని రద్దుచేయాలని సమస్యలను పరిష్కరించాలని చట్టబద్ధంగా న్యాయబద్ధంగా గత 27 రోజులుగా ఆందోళనకు దిగారని ఆయన వివరించారు.ప్రభుత్వానికి అంగన్వాడి కార్మికుల డిమాండ్లను ముందుగానే తెలియజేసినప్పటికీ కార్మికశాఖ,ప్రభుత్వం స్పందించని పరిస్థితుల్లోనే కార్మికులు నిరవధిక సమ్మెకు పూనుకున్నారని తెలియజేశారు.ఉద్యమంలో భాగంగా నిరసన కార్యక్రమాలకు నిర్వహిస్తున్న కార్మికులపై లాఠీచార్జీలు నిర్బంధాలు అక్రమ కేసులను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెట్టిందని ఇది అత్యంత దుర్మార్గమైందని అన్నారు.అత్యవసర సర్వీసుల చట్టం కింద కార్మికుల సమ్మెను నిషేధించడం కార్మిక చట్టాలకు వ్యతిరేకమైనదని ఆయన అన్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలను,చట్టవ్యతిరేక చర్యలను విడనాడాలని లేనియెడల రాష్ట్ర కార్మిక వర్గ ఐక్య ఆగ్రహానికి గురిగాక తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి బి.రాంసింగ్, జిల్లా నాయకులు కొండపల్లి శ్రీనివాస్,ఎం.కాంతారావు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గారు.... డ్రైనేజీ క్లీన్ చేయించండి.



ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)– బాలాజీ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోగల బాలాజీ నగర్ సర్పంచ్ పాయం స్వాతి ఇంటి పక్కన గల వరకుట్టి విజయలక్ష్మి ఇంట్లో డ్రైనేజీ నీళ్లు వెళ్లి దుర్గంధ పూరిత వాసన వస్తుందని డ్రైనేజీ ని క్లీన్ చేయించాలని సర్పంచును గ్రామ కార్యదర్శిని వేడుకుంటున్నారు. డ్రైనేజీలో చెత్తాచెదారం అంతా జామై నీరు వెళ్లకుండా వరకుట్టి విజయలక్ష్మి ఇంట్లోకివెళ్లి పెద్ద మడుగు లాగా ఏర్పడినదని ఆమె వాపోతున్నారు. కార్యదర్శికి సర్పంచుకు ఎన్నోసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని ఆమె ఆవేదన చెందుతున్నారు.వెంటనే డ్రైనేజ్ నిక్లీన్ చేయిస్తారని దుర్గంధపూరిత వాసనను రాకుండా నివారించాలని కోరుతున్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య కుటుంబ సభ్యులు ఆయన అనుచర బృందం తిరుమల తిరుపతి దేవస్థానాన్ని సందర్శించి శ్రీ వెంకటేశ్వర స్వామికి తల నిలాలిచ్చిమొక్కును తీర్చుకున్నారు. తను అనుకున్న సంకల్పం నెరవేరటం, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన శాసనసభ్యులు అందరి కంటే అత్యధిక మెజార్టీ ఓట్లతో గెలవడం తొ ఆయన కోరిన కోరికలు తీర్చే కలియుగ దైవమైన తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి మొక్కును తీర్చుకున్నారు.

# రజాక్‌కు మద్దతు తెలిపిన సింగరేణి మైనార్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం ఏరియాలో సింగరేణి మైనార్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులచే ఆదివారం మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ఏరియా మొత్తంలో మైనారిటీ ఎంప్లాయిస్ 350 మంది పనిచేస్తున్నారని, వారందరి కోరిక మేరకు రజాక్ గత పది సంవత్సరాల నుండి ఏరియాలో కులమతాలకతీతంగా అందరికీ అన్ని సందర్భాల్లో అందరికీ చేదోడు వాదోడుగా ఉంటూ వారి సమస్యలపై గళం విప్పుతూ సమస్యల పరిష్కారం కోసం పలు కార్యక్రమాలు చేయడమే కాకుండా వారి ఇంటి సభ్యుడిగా మన్నలను పొందడం జరిగిందన్నారు. అనుభవం ఉన్న నాయకుడు అన్ని రంగాలలో విషయ పరిజ్ఞానం కలిగి కార్మిక మిత్రులందరికీ న్యాయం చేసే విధంగా సేవ చేయడం జరిగిందని, ఇలాంటి నాయకుడికి సముచిత స్థానం కల్పించాలని ఐఎన్టీయూసీ అధిష్టానాన్నికోరుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా జరగబోయే ఎన్నికలలో కూడా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో అసోసియేషన్ కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు తెలిపి వారి విజయంలో కీలకపాత్ర వహిస్తుందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సింగరేణి మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ ఆసిఫ్ ట్రెజరర్ కరీం సెంట్రల్ చీఫ్ ఆర్గనైజర్ షేక్ షకీల్, కన్వీనర్ , అజీమ్ , ఎగ్జిక్యూటివ్ మెంబర్ గౌస్ , సెంట్రల్ కమిటీ సభ్యులు సత్తార్, నయీం, గౌస్, అక్బర్ ,సలీం అతహర్ , అనీఫ్, సభ్యులు, నాయకులు, పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో జావా బైక్ షోరూమ్

### -ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కూనంనేని, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



లక్ష్మిదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని లక్ష్మిదేవిపల్లి ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన జావా ద్విచక్ర వాహనాల షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు,సిపిఐ పార్టీ జిల్లా సెక్రటరీ సాబీర్ పాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైక్‌లు వారికి సర్వీస్ ఇచ్చే విషయంలో రాజీపడకుండా ముందుకు సాగాలని షోరూం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షోరూం యాజమాన్యం కుటుంబ సభ్యులు, మైనారిటీ నాయకులు ఖురేశి, మండల నాయకులు పూనెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం అభివృద్ధి కోసం ఓ బృహప్రణాళిక రూపొందించాలి

### - ఎమ్మెల్యే కూనంనేనిని కోరిన చిరు వ్యాపార సంఘాలు



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) –కొత్తగూడెం పట్టణంలో ప్రశ్నార్థకంగా మారుతున్న స్థానిక వ్యాపారుల మనుగడ కోసం ఓ బృహత్తర ప్రణాళిక రూపొందించాలని కొత్తగూడెం పట్టణ చిరు వ్యాపారులు సంఘాలు “ కన్వీనర్ మొరిశెట్టి భవాని ప్రసాద్, తాటిపల్లి శంకర్ బాబు ఆధ్వర్యంలో పలువురు వ్యాపారులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కోరారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు, ఆన్లైన్ వ్యాపారాల వల్ల కొత్తగూడెం పట్టణంలో స్థానిక వ్యాపారులు, చిరు వ్యాపారుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, కొత్తగూడెం భవిష్యత్తు బాగుండాలంటే పట్టణ సుందరీకరణ చేపట్టడంతో పాటు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఉన్న ఖాళీ స్థలంలో వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేయాలని కోరారు.కొత్తగూడెం నుంచి హైదరాబాద్ కు రాకపోకల సాగించే వారికోసం గతంలో రద్దు అయిన రైళ్లను పునరుద్ధరించి, కొత్తగా మరో రెండు రైళ్లు నడిచే విధంగా చూడాలని,సింగరేణి స్థలాల్లో ఉన్న నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించే విధంగా చర్యలు కోరారు. పట్టణంలో ఉన్న నాలుగు ప్రధాన రహదారులను డబుల్ లైన్ రోడ్లుగా మార్చి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని,కూరగాయల మార్కెట్, ఫ్రూట్స్ అండ్ ఫ్లవర్స్ మార్కెట్ లను మరింత అభివృద్ధి చేయడంతో పాటు ఫుడ్ కోర్ట్ ను ఏర్పాటు చేయాలని చేయాలని కోరారు.ఇండస్ట్రియల్ పార్క్, ఐటి హబ్ ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని, శిథిలావస్థకు చేరిన సింగరేణి సంస్థకు చెందిన కాంప్లెక్స్ ల స్థానంలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ లను నిర్మించాలని కోరారు.ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి కొత్తగూడెం పట్టణ అభివృద్ధికి ఓ బృహప్రణాళిక రూపొందించాలని ఎమ్మెల్యే కూనంనేనిని కోరారు.అనంతరం ఆయనను ఘనంగా సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే కూనంనేనిని కలిసిన వారిలో కొత్తగూడెం స్థానిక వ్యాపార సంఘం సభ్యులు అబీద్, పల్లపోతు శ్రీనివాసు (వాసు) గునిపాటి ఆనంద్, మొరిశెట్టి నరసింహారావు, హన్స్ రాజ్ జకోటియా, అనూప్ ఖండేల్వాల్, మొరిశెట్టి అనీష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న మల్లు నందిని విక్రమార్క

**డిప్యూటీ సీఎం పేరున క్రికెట్ కప్ నిర్వహించడం సంతోషకరం....**





చింతకాని, సూర్య మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, రాష్ట్ర ఆర్థిక ,విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క పేరున జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరమని భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డీసీఎం క్రికెట్ టోర్నమెంట్ను ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేసేందుకు యువత ముందుండాలన్నారు నేటి యువతరమే రాష్ట్ర అభివృద్ధికి కారకులని అభివర్ణించారు యువకులు క్రీడలతో పాటు రాజకీయాలను సైతం రాణించాలని ఆకాంక్షించారు క్రీడా పోటీలను బట్టి పేరును నిర్వహించడం అభినందనీయమని క్రీడాకారులకు అండగా అండగా ఉంటామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పందిళ్ళపల్లి గ్రామ సర్పంచ్ లింగం రేణుక, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, బొప్పారం గ్రామ సర్పంచ్ షేక్ గౌస్యబి , పందిళ్ళపల్లి ఎంపిటిసి ఓర్సు వీరభద్రం, కాంగ్రెస్ నాయకులు ఇనుకుల్ల నాగసూరారెడ్డి, వాక వీరారెడ్డి బందెల నాగార్జున, ఇనుకుల్ల బ్రహ్మారెడ్డి , లింగం రాధాకృష్ణ కూరపాటి రామ్మోహన్ రాజు , షేక్ ఆదం సాహెబ్, చట్టు వెంకటేశ్వర్లు సింగారపు మల్లి, క్రీడాకారులు సిపిఐ నాయకులు మండే కృష్ణయ్య, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**సత్తుపల్లిలో క్రికెట్ బాక్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్**

**క్రికెట్ ఆడి అలరింప చేసిన మట్టా దంపతులు**





సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ క్రీడాకారులకు, క్రీడల అభివృద్ధికి, సంపూర్ణ సహకారం అందిస్థామని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ అన్నారు.ఆదివారం పట్టణంలోని లలిత కుమారి ఆసుపత్రి రోడ్డులో వీఆర్.క్రికెట్ బాక్స్ ను ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం బ్యాటు పట్టి ,క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు మట్టా దంపతులు.అనంతరం వారు మాట్లాడుతూ పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో గల యువతలోని నైపుణ్యాలను అభివృద్ధి పరచడానికి ఇలాంటి ఆడిటోరియంల అవసరం ఎంతైనా ఉందన్నారు.వీ.ఆర్ క్రికెట్ బాక్స్ ను ఏర్పాటు చేసిన యువకుడు జనకనూరి విరించిని ప్రోత్సాహించి, అభినందనలు తెలిపారు.అనంతరం మట్టా రాగమయి దయానంద్ ను జనకనూరి శ్రీనివాసరాజు,శైలజ దంపతులు శాలవా,జ్ఞాపికలతో సత్కరించారు.ఈకార్యక్రమంలో సింగరేణి ఓసీ.పీఓ.వెంకటాచారితో పాటు విరించి కుటుంబ సభ్యులు శ్రీనివాసరాజు,శైలజ,సీతారావమ్మ,భాను ప్రకాశరాజు,శ్రీకాంత్,ఇందిర,మధుసూదన రాజు,శ్యామకృష్ణ,మాధవిలతో పాటు కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, గాదె చెన్నకేశవరావు,కమాల్ పాషా,పింగిలి సామ్యేలు,విరివాడ అజయ్,సందీప్ గౌడ్,మానుకోట ప్రసాద్,నిమ్మగడ్డ శ్రీనివాసరావు కాంగ్రెస్ మహిళా నాయకులు కుమారి,సరోజని తదితరులు పాల్గొన్నారు.

# అభయ హస్తం దరఖాస్తుల డేటా ఎంట్రీ షురూ

**యుద్ధ ప్రాతిపదికన ఆన్లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియ**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..అభయ హస్తం ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ముగియడంతో ఆన్లైన్లో డేటా ఎంట్రీ ప్రక్రియను అధికార యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. ప్రైవేటు కంప్యూటర్ ఆపరేటర్ల ద్వారా డేటా ఎంటర్ చేసే ప్రక్రియను ప్రారంభించి ఈనెల 14వ తేదీ డేటా ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలతో శరవేగంగా ప్రారంభమైంది. ప్రజా పాలన అభయహస్తం దరఖాస్తు స్వీకరణ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గత డిసెంబర్ 28వ తేదీ నుండి జనవరి 6 వరకు ఏర్పాటు చేసిన దరఖాస్తు స్వీకరణ గ్రామసభలు విజయవంతంగా ముగిసింది. గ్రామ గ్రామాన ప్రజలు గ్రామసభలకు పోటెత్తి దరఖాస్తుదారులు సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల దరఖాస్తు స్వీకరణకు మండలంలో విశేష స్పందన లభించింది. పెనుబల్లి మండలంలో 33 పంచాయితీల నుండి 19,424 దరఖాస్తులను ప్రజలు లబ్ధిదారులుగా అందించారు. దరఖాస్తు చేసుకోలేనివారు అధైర్యపడవద్దని ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని నాలుగు నెలలకు ఒకసారి కార్యక్రమం ప్రారంభమవుతుందని ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తులు అందించవచ్చుని గ్రామసభల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి దయానంద్ తెలియజేశారు.



# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రాచూరి శ్రీనివాసరావు(50) మృతి చెందాడు. ఎన్టీఆర్ జిల్లా చనుబండ వాసి రాచూరి శ్రీనివాసరావు లంకపల్లి గ్రామంలో నివాసముంటు బైక్ పై సమోసాలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం ఉదయం సుమారు 5 గంటల సమయంలో సమోసా తయారీ సరుకుల కోసం లంకపల్లి నుండి సత్తుపల్లి కి వెళుతుండగా లంకపల్లి వద్ద జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో శ్రీనివాసరావుకి బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులు, స్థానికులు పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. వియ్యం బంజర పోలీస్ స్టేషన్లో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ జి. సూరజ్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# కన్నుల పండుగగా లక్ష తులసి దళార్చన

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రంలోని శ్రీ రాజగోపాలస్వామి దేవాలయం లో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం లక్ష తులసి దళార్చన కార్యక్రమం కన్నుల పండుగుగా జరిగింది. దేవాలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష తులసి దళార్చన కార్యక్రమం ను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేదమంత్రోచరణ నడుమ... అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలనిసకల జీవకోటి ఆనందంగా జీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పూజారి ముడుంబ రామానుజాచార్యులు. గ్రామ పెద్దలు గెల్లా మహేష్, అక్కినేని నాగేశ్వరరావు, నూతక్కి ప్రసాద్. కొత్తా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విరివాడదే తొలి నామినేషన్

**రజక సంఘం అధ్యక్ష అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన విరివాడ నాగభూషణం**

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

సత్తుపల్లి పట్టణ రజక సంఘం అధ్యక్ష ఎన్నికలు ఫిబ్రవరి మొదటి వారంలో జరుగనున్న నేపద్యంలో నామినేషన్ల పర్వం మొదలవ్వగా తొలి నామినేషన్ ను విరివాడ నాగభూషణం ఆదివారం దాఖలు చేశారు. స్థానిక దోబీ ఖానాలో సమావేశమైన రజక సంఘం ఎలక్షన్ కమిటీకి విరివాడ తన పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పంతంగి నరసింహారావు, మరికంటి సత్యనారాయణ ,కొవ్వూరి మాధవరావు ,రాయల సత్యనారాయణ ,కానూరి శ్రీను ,మరికంటి సుబ్బారావు, కోట వెంకటేశ్వరరావు, గజెల్లి శ్రీను ,గజెల్లి రత్నాకర్ రావు ,కొవ్వూరి మాధవరావు, సంఘెపు సాంబశివరావు ,సాయి శ్రీను, ఈలప్రోలు రామ్మూర్తి ,కోటా శేషయ్య,పట్టణ రజక సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కని కలిసిన " పే బ్యాక్ టు ది సొసైటీ " సభ్యులు





మధిర :సూర్య (మేజర్ న్యూస్) ఖమ్మం జిల్లా మధిర నియోజక వర్గం కేంద్రమైన మధిర పట్టణములోని మినిస్టర్ క్యాంప్ కార్యాలయము నందు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను "పే బ్యాక్ సొసైటీ" వ్యస్థాపకులు జంగం లక్ష్మణరావు, జమ్మి జైపాల్, సిహెచ్ కనకయ్య ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా. బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన సామాజిక మార్పు కోసమే పేద ఇంజనీరింగ్,వైద్య విద్యార్థులకు సొసైటీ సభ్యులు గత ఎనిమిది సంవత్సరాల నుండి ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలల్లో నాణ్యమైన విద్య వైద్యాన్ని అందించాలని కోరుతూ అలాగే ఖమ్మం జిల్లా హెడ్ క్వార్టర్ లోనే కాక శాసనసభ నియోజకవర్గ హెడ్ క్వార్టర్లలో కూడా డా. బి .ఆర్ .అంబేద్కర్ మరియు మహాత్మా జ్యోతిరావు పూలే పేర్లతో సెంట్రల్ డిజిటల్ లైబ్రరీలు మరియు మీటింగ్ / ఫంక్షన్ హాల్స్ ని ఏర్పాటు చేయాలని ఎస్సీ ఎస్టీ అడక్వసి జీవో నెంబర్ 2 ని రద్దు చేస్తూ జీవో నెంబర్ 5 ని అమలు చేయాలని కోరారు. ఈ విషయంపై డిప్యూటీ సీఎం భట్టి సానుకూలంగా స్పందించారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ నాగేశ్వరరావు, డా సుబ్బారావు, మామిడి నారాయణ, డి పుల్లయ్య, ఎన్.శంకర్, కొచ్చెర్ల శ్రీనివాస్, రిపోర్టర్ పప్పుల వేణుగోపాల్, జంగం జయాకర్, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ శివకృష్ణ,బి. మోహన్ రావు, కే. నవీన్, వి ప్రవీణ్ కుమార్, ఎన్ రవీందర్, జె ఏసుదాస్, డి వై రత్నం, పి శ్రీనివాస్ ఇన్నయ్య, రామకృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ సీనియర్ నాయకుడు మృతి

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్



ఖమ్మం రూరల్ మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు తోట రామయ్య(81) అనారోగ్యంతో ఇంటి వద్ద మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా , సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలు వేసి నివాళులర్పించారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగిళ్ల వీరభద్రం, జిల్లా సమితి సభ్యులు ఎడ్లపల్లి శంకరయ్య, సర్పంచ్ ముత్యం చిన్నకృష్ణ రావు, బిఆర్ఎస్ కార్పొరేటర్ తోటరామారావు, కాంగ్రెస్ జిల్లా నాయకుడు తోట వీరభద్రం, సిపిఐ గ్రామ నాయకులు తోట బిక్షం, తోట వెంకటేశ్వర్లు, తోట చిన్నపయ్య, శంకరయ్య తదితరులు ఉన్నారు.

# మే నెలాఖరు కల్లా సీతారామ కాలువల పనులు పూర్తి చేయాలి

**సత్తుపల్లి, పాలేరు టన్నెల్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలి**

**సీతారామ ఎత్తిపోతల పథకంపై ఉన్నతస్థాయి సమీక్ష లో మంత్రి తుమ్మల**



**ఖమ్మం, (సూర్య బ్యూరో)**ఈ ఏడాది మే నెలాఖరు కల్లా సీతారామ కాలువల పనులు అన్నీ పూర్తి చేయాలని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీటి పారుదల శాఖ అధికారులకు ఆదేశించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులపై సమీక్షసందర్భంగా సీతారామ పనుల పురోగతి, చేపట్టాల్సిన కార్యాచరణపై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మంత్రి తుమ్మల పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సాగు నీరందించే ఉద్దేశంతో చేపట్టిన సీతారామ ప్రాజెక్టుపై సుదీర్ఘంగా సమీక్షించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరారవు మాట్లాడుతూ..పెండింగ్ లో ఉన్న సీతారామ ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల అధికారులకు ఆదేశాలుజారీ చేశారు. అనుకున్న స్థాయిలో పనుల్లో వేగం పెంచితే ఈ ఏడాదిలోనే వైరా ప్రాజెక్టు, లంకా సాగర్, ఎన్నెస్పీ ఆయకట్టులోని సుమారు లక్షా 60 వేల ఎకరాలకు సాగు నీరు అందించే విధంగా పనులు పూర్తి చేయాలి. ఇప్పటికే ప్రాజెక్టుకు సుమారు రూ.7500 కోట్లు ఖర్చు చేశారని అన్నారు. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి మూడు పంప్ హౌజ్ లు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు. ఏన్కూరు వద్ద లింకు కెనాల్ పనులకు టెండర్లు పూర్తి చేసి పనులు మొదలుపెట్టి వేగంగా పూర్తి చేయాలని సూచించారు. సుమారు రూ.70 కోట్లతో ఈ పనులుపూర్తి చేస్తే వచ్చే సీజన్ లోనే వైరా ప్రాజెక్టు, లంకసాగర్, బేతుపల్లి పరిధిలో ఆయకట్టుకు నీరందించే అవకాశం ఉందన్నారు. ఇటీవల గండుగులపల్లిలో జరిగిన సమావేశంలో సమీక్షించిన అంశాలను ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి మంత్రి తుమ్మల తీసుకెళ్లగా..సంబంధిత పనులను దశల వారీగా ప్రాధాన్యతను బట్టి పూర్తిచేసి మే నెలాఖరు కల్లా పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ అధికారులను ఆదేశించారు. యాతాలకుంట భూసేకరణ పూర్తయితే సత్తుపల్లి టన్నెల్ ద్వారా లంకసాగర్, బేతుపల్లి కెనాల్ కు ఈ సీజన్ లోనే సాగునీరు అందించే అవకాశం ఉందని తుమ్మల తెలిపారు. సీతారామ కాలువల పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మే నెలాఖరు కల్లా అన్ని ప్రాంతాల్లో కాలువల నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు. ఏన్కూరు వద్ద కాలువ పనులు పూర్తి చేస్తే..అక్కడి నుంచి వైరా ప్రాజెక్టుకు లింకు కెనాల్ కలిపే పనులు చేపట్టవచ్చని ..ఈ పనులకు సంబంధించి వెంటనే టెండర్లు ఆహ్వానించాలని నీటి పారుదల శాఖ అధికారులకు మంత్రి తుమ్మల సూచించారు. ఈ పనులు పూర్తయితే..సీతారామ ద్వారా నీరు ఎన్నెస్పీ ఆయకట్టుకు నీరు అందించేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. లింకు కెనాల్ పనులు పూర్తి చేస్తే..వైరా జర్వాయర్ తోపాటు లంకాసాగర్ కు నీరు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. సత్తుపల్లి ట్రంకు కెనాల్ కు సంబంధిచి భూ సేకరణకు చెల్లించాల్సిన రూ.12కోట్లు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూసేకరణ నిధులు చెల్లించి వెంటనే పనులు చేపడితే యాతాలకుంట ట్రంకు పనులు పూర్తి చేయవచ్చని సూచించారు. అదేవిధంగా పాలేరు టన్నెల్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాలేరు టన్నెల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ కు సైతం నీరు అందించే అవకాశం ఉంటుందని అధికారులకు సూచించారు. పై పనులన్నీ పూర్తి చేస్తే వైరా రిజర్వాయర్ కింద లక్షా 60 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించవచ్చని మంత్రి తుమ్మల అభిప్రాయపడ్డారు. ఈ సమీక్ష సమావేశంలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ను కలిసిన కురుమ సంఘం పెద్దలు..



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)..ఆలేరు ఎం ఎల్ ఏ,ప్రభుత్వ విప్ బీర్ల.ఐలయ్య కురుమను ఖమ్మం జిల్లాకురుమసంఘం పెద్దలు మర్యాదపూర్వకంగా కలిశారు.రాష్ట్ర సంఘ భవనంలో అధ్యక్షులు ఎం ఎల్ సి ఎగ్గే.మల్లేశం ఆధ్వర్యంలో ఎం ఎల్ ఏ,విప్ బీర్లఐలయ్య కు సన్మాన కార్యక్రమానికి హాజరై పలు సమస్యలపై వివరించి కురుమలు రాజకీయ పరంగా వెనుకబడి ఉన్నారని,కాంగ్రెస్ ప్రభుత్వంలో విప్ గా ఎన్నుకోవడం సంతోషమని చట్ట సభలో ప్రభుత్వంలో బాగస్వాములైన మీ ద్వారా నామిటెడ్ పదవులు ఇప్పించాలని,సంఘనికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.స్పందించిన ఎం ఎల్ ఏ విప్ బీర్ల.ఐలయ్య మాట్లాడుతూ తన వంతు సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు.ఐలయ్య ను సన్మానించిన వారిలో ఖమ్మం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి చిన్నం.మల్లేశంకురుమ,పగడాల.మధు,గౌరవ సలహాదారులు మాయర.గంగయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నం.వెంకటేశ్వర్లు, బన్నే.వెంకటేశ్వర్లు,మనోహర్,తుప్పతి.శ్రీను పాల్గొన్నారు.

# యువత క్రీడా స్ఫూర్తే నిజమైన దేశభక్తి

**యువత చెడు వ్యసనాలకు దూరం కావడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి.**





ఖమ్మం సూర్య ప్రతినిధి..ఖమ్మంలోని అంబేద్కర్ భవనంలో పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సీహెచ్.మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో క్లాసిక్ జిమ్ సౌజన్యంతో జిల్లాస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ పవర్ లిఫ్టింగ్ స్టేట్ సెక్రటరీ జోసఫ్ , తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ మాజీ సెక్రెటరీ సుజిత్ కూమార్ , సాట్ పవర్ లిఫ్టింగ్ కోచ్ ప్రవీణ్ కూమార్ , ఖమ్మం డిస్ట్రిక్ పవర్ లిఫ్టర్ అసోఫియేషన్ ప్రెసిడెంట్ య.స్కె. గౌస్ పాషా , క్లాసిక్ జిమ్ ప్రోపరేటర సిహెచ్ నైన జోరే , కాంగ్రెస్ పార్టీ నాయకులు , 24వ డివిజన్ కార్పోరేటర్ కమర్తపు మురళి , కాంగ్రెస్ పార్టీ నాయకులు , మాజీ నగర్ గ్రంధాలయం చైర్మన్ అశ్రిఫ్ , టూ టౌన్ సిఐ స్వామి లు పాల్గొని ప్రారంభించి మాట్లాడారు . యువత క్రీడా స్ఫూరై స్ఫూర్తితో నిజమైన దేశభక్తి , నేటి యువత క్రీడారంగంలోకి మారాలి అప్పుడే నిజమేనా దేశభక్తి వెలుగులోకి వస్తుందని , యువత చెడు వ్యసనాలకు దూరం కావడానికి వాళ్లు ఆత్మవిశ్వాసం పెంపోదించడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయమన్నారు . గత సంవత్సరంలో జరిగిన ఆసియా లో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీలలో సత్తా చాటిన వి మల్లికా ఇక్కడ వారు కావడం ఎంతో గౌరవకారణమన్నారు . ఈ కార్యక్రమంలో నగీనా చౌదరి , జె సే కృష్ణ , వి మల్లేశం , శ్యామ్ , జయప్రసాద్ , రాజేశ్వరి , వి దుర్గన్ , సిఎస్ నాగరాజు , కే కృష్ణారావు , సుదికర్ , ప్రవీణ్ కుమార్ , సుజాత , సతీష్ , ఆసిఫ్ , నవీన్ , గౌతమ్ , హర్షత్ , సాయి తదితరులు పాల్గొన్నారు .

# ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతాం



**– డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – ఆటో కార్మికులు గత నెల రోజులుగా అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్తామని డిసిఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆటో కార్మికుల సమస్యలపై పాల్వంచ దమ్మపేట సెంటర్ లోని శ్రీ శ్రీనివాస ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రదర్శన నిర్వహించారు. దమ్మపేట సెంటర్ నుండి పాత పాల్వంచలోని కొత్వాల ఇంటివరకు ప్రదర్శనగా వెళ్ళి ఆయనకు వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వం ఆచరిస్తున్న మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం పథకం వలన ఆటోలకు గిరాకీ లేకుండాపోతున్నదని, ఆటో నే జీవనాధారంగా బ్రతుకుతున్న తమ జీవితాలు అగమ్యగోచరంగా తయారైందని ఆటో యూనియన్ నాయకులు కొత్వాలకు వివరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యలను జిల్లాకు చెందిన భట్టి, పొంగులేటి, తుమ్మల దృష్టికి తీసుకువెల్తామని, వారి ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సమస్యను వివరించనున్నామన్నారు. ఆటో కార్మికుల దిగులుపడాల్సిన అవసరం లేదని, త్వరలోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కొత్వాల తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీనివాస ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చెన్నూరి రాము, మంద మురళి, అగ్నిమండల భాస్కరరావు, గండూరి శ్రీనివాసరావు, ఎస్ కే జానీ, టి.అనిల్, ఎన్.గిరి, ఎస్కే మున్నా, కొచ్చర్ల విజయ్, పంపన రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో ఫుట్ బాల్ ఉమ్మడి జిల్లా ఛాంపియన్ ట్రోఫీని ప్రారంభించిన దమ్మాలపాటి.



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్న్యూస్)– ఇల్లందులోని రన్స్ అండ్ గోల్ స్టేడియంలో సింగరేణి ఫుట్బాల్ క్లబ్ (ఎస్ఎఫ్సి ) ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఫుట్బాల్ ఛాంపియన్ ట్రోఫీ 2024 టోర్నమెంటును ఆదివారం ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి 12 ఫుట్బాల్ టీములు రాగ ఆదివారం ప్రారంభించిన ఈ ఫుట్ బాల్ కార్యక్రమంలో క్రీడాకారులను మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పరిచయం చేసుకొని చాంపియన్ ట్రోఫీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తొ పాటు మున్సిపల్ కౌన్సిలర్లు కుమ్మరి రవీందర్, అంకె పాక నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర ఈశ్వర్, ఏజె పి సుధాకర్ నిర్వాహకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి విచ్చేసిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట, సూర్య (మేజర్న్యూస్)–స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మండల కేంద్రం అశ్వారావుపేటలో ఆదివారం జరిగిన నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. పేట ప్రెస్క్లబ్ అధ్యక్షులు తోకల హరీష్ గుప్త యొక్క నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న జారె గృహాన్ని సందర్శించి హరీష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్, జూపల్లి ప్రమోద్, ఆలపాటి రాము, పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలి

**– గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించిన ఎంపీఓ వెంకటేశ్వరరావు**



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) –ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాల్సిందేనని గ్రామపంచాయతీ సిబ్బందిని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు ఆదేశించారు. ఆదివారం జానంపేట గ్రామపంచాయతీ భూపతిరావుపేట గ్రామంలో పైప్లైన్ లీకేజీ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని విషయం తెలుసుకున్న ఎంపీఓ ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. తక్షణమే లీకేజీలు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. గ్రామపంచాయతీ విధులను సక్రమంగా నిర్వర్తించాలని స్థానిక సెక్రటరీలను, పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఆదివారం సైతం సమస్య తెలపగానే గ్రామానికి వచ్చి సమస్యను పరిష్కరించిన ఎంపిఓ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు నాగిని, కృష్ణమూర్తి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ కూనంనేని నీ కలిసిన ఎన్ఎండిసి కార్మిక నాయకులు.



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–ఎన్ఎండిసి స్పాంజ్ ఐరన్ యూనిట్అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ని స్పాంజ్ ఐరన్ ఐఎన్టియూసి యూనియన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలసి వారికి వినతి పత్రం ఇవ్వ డం జరిగినది. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఈ ప్లాంట్ భవిష్యత్తు కోసం సీఎం దాకా తీసుకువెళ్తాము అని హామీ ఇవ్వడం జరిగినది.

## ఓడిన గెలిచిన ప్రజల్లోనే ఉంటాం

**–అభివృద్ధి కి కేరాఫ్ టిఆర్ఎస్...**

**–మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు..**



దమ్మపేట, సూర్య (మేజర్న్యూస్) – రాజకీయంలో గెలుపు ఓటములు సహజమని.. గెలిచిన ఓడిన ప్రజలలోనే ఉంటామని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు తెలిపారు. మండల పరిధిలోని తాటి సుబ్బన్న గూడెం గ్రామంలోని మెచ్చా నాగేశ్వర రావు నివాసంలో టిఆర్ఎస్ పార్టీ మండల కార్యకర్తల సమావేశం ఆదివారం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు మాట్లాడుతూ ఓడిపోయామని కార్యకర్తలు బాధపడవలసిన అవసరం లేదని పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. ప్రజా తీర్పును శిరసా వహించి ఓడిపోవడానికి కారణాలను సరిచేసుకోవాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులకు కొండంత అండగా రైతుబంధు పెట్టుబడి సహాయం ప్రతి రైతుకు సమయానికి అందించేవారని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుబంధు పడుతుందో లేదో అర్థం కాని పరిస్థితిలో రైతుల కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజలతోపాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరు ప్రజల పక్షాన నడుంబించాలని పిలుపునిచ్చారు. ఏ ఎన్నికలు వచ్చిన కార్యకర్తలు అందరూ ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మండల నాయకులు దారా యుగంధర్, మందలపల్లి ఎంపీటీసీ దేవరపల్లి అజయ్ కుమార్, చీకటి రామారావు,మండల నాయకులు జలగం వాసు బాబు, పట్టణ అధ్యక్షులు యార్లగడ్డ బాబు, మహమ్మద్ అబ్దుల్ జిన్నా, మల్కారం సర్పంచ్ కునుసోతు రూప్ సింగ్, పాశం ప్రసాద్, మండల కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక**



కొత్తగూడెం,సూర్య (మేజర్న్యూస్) – కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి తదుపరి గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణపై సమీక్ష సమావేశం ఉంటుందని అన్ని శాఖల అధికారులు సమగ్ర నివేదికలతో హాజరు కావాలని కలెక్టర్ సూచించారు.

## ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు శీమకుర్తికి ఘన సన్మానం

అశ్వారావుపేట, సూర్య, (మేజర్న్యూస్)–అశ్వారావుపేట మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా ఇటీవల ఏకగ్రీవంగా నియామకం కాబడిన శీమకుర్తి శ్రీనివాసరావును ఆదివారం ఘనంగా సత్కరించారు. మండల పరిధిలోని ఊట్లపల్లి గ్రామంలో నాయకులు సుంకవల్లి వీరభద్రరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘ మండల అధ్యక్షునిగా శ్రీనివాసరావు ఎంపిక కావడం సంతోషకరంగా ఉందని ఆయనకు నా తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, జేష్ట సత్యనారాయణ చౌదరి, మాజీ మండల ఆర్యవైశ్య అధ్యక్షులు కొణిజర్ల ఉమామహేశ్వరరావు, ప్రార్థసారధి, ఆర్యవైశ్య సంఘ టౌన్ అధ్యక్షుడు జల్లిపల్లి గుప్త, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# బదిలీపై వెళుతున్న ఎస్పి వినీత్‌ని సన్మానించిన వ్యాపార సంఘుల నాయకులు





కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి బదిలీపై వెళుతున్న డాక్టర్ ఎస్ పి వినీత్ జి ని వ్యాపార సంఘుల నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం తాటిపల్లి రెసిడెన్సీ లో చిరు వ్యాపారాలు, వ్యాపార సంఘాల ఆధ్వర్యంలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ బోరిశెట్టి భవాని ప్రసాద్, కో కన్వీనర్ తాటిపల్లి శంకర్ బాబు, కోశాధికారి పల్లపోతూ శ్రీనివాసులు ఎస్పీని పూలమాలతో , పట్టు శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. అంతరం ఎస్పి మాట్లాడుతూ భౌతికంగా జిల్లా ప్రజలకు, వ్యాపారులకు దూరంగా ఉన్నప్పటికీ తన మనసంతా వారి వైపే ఆలోచిస్తుందన్నారు. తానెక్కడఉన్నపటికి వ్యాపారులకు ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో గునిపాటి ఆనంద్, త్రీ టౌన్ సిఐ వద్దేపల్లి మురళి,మొరిశెట్టి అనీష్ కుమార్, అనూప్ కాండేల్వాల్ ,కంభంపాటి రమేష్, కోడుమూరు శ్రీనివాసరావు, అబ్దుల్ బాసిత్,ఎం నరసింహారావు, ఏ.రమేష్, దోసపాటి రాము, వల్లబ్ దాస్ నారాయణ,కోళ్ల నరసింహారావు, డాక్టర్ పూర్ణ చందర్ రావు, డాక్టర్ ఉపేందర్, కూర శ్రీధర్,సీనియర్ న్యాయవాది సాంభశివరావు,ఏ శ్యామ్, బి. రామారావు, బజాజ్ శ్రీనివాస్,జి వెంకటేష్, అత్తులూరి ఉమా మహేశ్వరావు,గుడాల అచ్యుతరావు ,అయితప్రకాష్,ఎల్ సుదర్శన్, మిట్టపల్లి పాండురంగారావు, వీరభద్రంతో పాటు వస్త్ర, కిరాణా. ఐరన్, బంగారం షాప్ వ్యాపారులు, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# చింతా శారద కి డాక్టరేట్ డిగ్రీ



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– స్థానిక సింగరేణి మహిళా డిగ్రీ , పీజీ కళాశాలలో కామర్స్ విభాగాధిపతిగా విధులు నిర్వర్తిస్తున్న చింతా శారద కి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ డిగ్రీని ప్రధానం చేసింది.ప్రొఫెసర్ గంగాధర్ (డీన్ ఆఫ్ కామర్స్ ఉస్మానియా యూనివర్సిటీ హైద్రాబాద్) పర్యవేక్షణలో"సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెం ఏరియాలో చట్టపరంగా, స్వచ్ఛందంగా తీసుకుంటున్నటువంటి భద్రతా ప్రమాణాలు–ఒక పరిశీలన"అనే అంశం పై పరిశోధనాత్మక గ్రంథం సమర్పించినందుకు గానూ డాక్టరేట్ ప్రకటించారు.ఈ సందర్భంగా డాక్టరేట్ అవార్డ్ పొందడం పట్ల సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషల్ సొసైటీ జీఎం ఎన్ .వెంకటేశ్వర్లు, కరస్పాండంట్ మిస్ నికోలస్, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది శారదా ని ప్రత్యేకంగా అభినందించారు.

# కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో పర్యటించిన సింగరేణి. సి,ఎండి.



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని కోయగుడెం ఉపరితల గని లోసింగరేణి సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదివారం పర్యటించినట్లు ప్రాజెక్ట్ అధికారి ప్రహల్లాద తెలిపారు. ఈ సందర్భంగా వారికి ముందుగా పూల మొక్కను అందజేసి నూతనంగా సింగరేణి సంస్థకు సి, ఎండిగా పదవి బాధ్యతలు చేపట్టినందుకు ప్రాజెక్టు ఆధ్వర్యంలో అభినందనలు తెలియజేసినట్లు తెలిపారు. అనంతరం ఆయన వ్యూ పాయింట్ నుండి క్వారీ ఏరియాలో జరుగుతున్న ఓబి , బొగ్గు వెలికితీత పనులను పరిశీలించారు. రోజువారి ఉత్పత్తి, రవాణా గురించి ఏరియా జి.యం జాన్ ఆనంద్ ను అడిగి తెలుసుకున్నారు . పని స్థలలను సందర్శించి సర్ఫేస్ మైనర్ పనితీరును అడిగినట్లు తెలిపారు. సింగరేణి సంస్థ కేటాయించిన వార్షిక లక్ష్యాలను అధిగమించాలని, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని సూచించారు అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పిపి జి వెంకటేశ్వర్ రెడ్డి, డైరెక్టర్ ఆపరేషన్ ఎన్.వి.కె శ్రీనివాస్, సేఫ్టీ జీఎం గురవయ్య, జిఎం సెక్యూరిటీ దీక్షితులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్, డిజి యం పర్సనల్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన దరఖాస్తులపై సైబర్ నేరగాళ్ల కన్ను

**– ఓటీపీలు చెప్పవద్దన్న ఈ.బయ్యారం సీఐ శివప్రసాద్**



పినపాక, సూర్య(మేజర్ న్యూస్) – ప్రజాపాలన దరఖాస్తుల విషయంలో కూడా సైబర్ నేరగాళ్ల కన్నుపడే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ.బయ్యారం సీఐ శివప్రసాద్ ప్రజలను కోరారు. ఆయన ఈ బయ్యారం పోలీస్ స్టేషన్‌లో ఆదివారం మాట్లాడుతూ మీకు ఇల్లు మంజూరైంది,ఓటీపీ చెప్పండని సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తే అప్రమత్తంగా ఉండాలన్నారు.సైబర్ నేరగాళ్లు ప్రజా పాలన దరఖాస్తుదారులను టార్గెట్ చేసే అవకాశం ఉందని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ముందుగానే హెచ్చరిస్తున్నామన్నారు . ప్రజా పాలనకు దరఖాస్తు ఇచ్చినవారు మీకు పథకాలు మంజూరు చేస్తామని చెప్పి మొబైల్ ఓటీపీ అడిగే అవకాశం ఉందని ఓటీపీలు చెప్పమంటే చెప్ప వద్దన్నారు. దీనివల్ల మీ అకౌంట్లో డబ్బులు పోగొట్టుకోనే అవకాశం ఉందని అప్రమత్తం చేశారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి ఇల్లు మంజూరు అయిందని, మొబైల్ ఓటీపీ అడుగుతూ చాలామందికి ఫోన్ కాల్స్ వస్తున్నట్లుగా తెలుస్తుందని, తస్మాత్ జాగ్రత్త అని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అప్రమత్తం చేస్తున్నామన్నారు. ప్రజలు సైబర్ నేరగాల వలలో పడకుండా పోలీస్ శాఖ సూచించే సూచనలు పాటించాలన్నారు. సైబర్ నేరాల హెల్ప్ లైన్ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలన్నారు.

# మున్సిపల్ వర్కర్స్ కు వేతనాల కోసం ఆందోళనకు సిద్ధం - సిఐటియు.



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) – మున్సిపల్ వర్కర్స్ కి మూడు నెలల వేతనాలు ఇవ్వాలని అదేవిధంగా పిఎఫ్ ను కూడా చెల్లించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటియు)ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని సిఐటియు డివిజన్ సెక్రెటరీ అబ్దుల్ నబీ పిలుపునిచ్చారు.స్థానిక సిఐటియు భవనం లో సమావేశం చుక్క చందర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా నభి మాట్లాడుతూ మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్ మూడు నెలలుగా వేతనాలు లేకుండా ఇబ్బంది పడుతుంటే మున్సిపల్ అధికారులు గాని పాలకవర్గంగానే పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని దీనికై విడుదలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా 15 నెలల నుండి పీఎఫ్ జమ చేయకుండా ఆ డబ్బుని తిరిగి వేతనంగా చెల్లిస్తు కార్మికులను మోసం చేస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా పాలకవర్గం,మున్సిపల్ అధికారులు వేతనాలు ఇవ్వకుంటే ఆందోళన కార్యక్రమం చేపడుతూ కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మండల కార్యదర్శి తాళ్లూరు కృష్ణ, కుకట్ల శంకర్,వర్కర్స్ కోలపురి.వేణు రాజేశ్వరి,ఎలకపల్లి చంద్రకళ, మహబూబ్ రెడ్డి, శంకర్, పద్మ తదితరులు పాల్గొన్నారు.